విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 28, ఫిబ్రవరి 2025

ఇంటి నిర్మాణాలకు రూ.10 కోట్లు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలి

14న విశాఖ ప్రైవేటీకరణపై ఆందోళనలు
సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర, అనంతపురం : ఇంటి నిర్మాణాలకు 10 వేల కోట్లు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించాలని మార్చి 14న విశాఖ ప్రైవేటీకరణపై ఆందోళనలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో రేపు రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెడుతున్న బడ్జెట్‌పై విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల కోట్ల బడ్జెటు ప్రవేశపెట్టబోతు న్నారన్నారు. ఇళ్ల స్థలాలు ఇంటి పట్టాల విషయంలో చంద్రబాబు నాయుడు, ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి నిర్మాణం కోసం 4 లక్షలు ఇస్తామన్నారు. పేదల ఇంటి పరిష్కారం కావాలంటే పదివేల కోట్లు బడ్జెట్ కేటాయించాలన్నారు. 32 మంది బలిదానాలు దాదాపు కమ్యూ నిస్టు పార్టీ నాయకుల త్యాగాలతో విశాఖ ఉక్కు కర్మాగారం స్థాపించబడిం దన్నారు. 2 లక్షల కోట్ల ఆస్తిని తగలబెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కుకు నామమాత్రం బడ్జెట్ కేటాయించి తాత్కాలిక ఉపశమనం తప్ప దీనిని ప్రైవేటీకరణ కాకుండా ఆపడానికి ప్రయత్నించాలన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి గనులు కేటాయించకుండా అప్పుల్లో తీసుకొని పోయి ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ఉండే ఎన్డీఏ కూటమి నాయకుల విశాఖ గేటు వద్ద వచ్చి కార్మికులకు భరోసా కల్పించాలన్నారు. మార్చి 14న వామపక్ష పార్టీలతో కలిసి విశాఖ ఉక్కు కర్మాగార ప్రైవేటీకరణకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రమాదకర పరిస్థితుల్లో ఉంది. బీజేపీ ఆర్ఎస్ఎస్ సంఘ పార్టీలు 400 సీట్లు వస్తే రాజ్యాంగం మారుస్తామని మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావడం జరుగుతోందన్నారు. బీహార్ నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయుడు సహకారంతో బీజేపీ ప్రభుత్వం నడుస్తోంది. ముస్లిం మైనారి టీలు, దళితులు, ఆదివాసీలపై దాడులు జరుగుతున్నాయి అన్నారు. లౌకికవాదం, సామ్యవాదం, పదాలను రాజ్యాంగ పీఠిక నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతోందన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా తొలగించే ప్రసక్తే లేదన్నారు. మార్చి 23 సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14వ తేదీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వరకు సిపిఐ జాతీయ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలపై ప్రజా కార్యక్రమాలు చేపడతామన్నారు. రాయలసీమ జిల్లా హెచ్ఎన్ ఎస్ఎస్ సంబంధిత హంద్రీనీవా 6 లక్షల నాలుగు వేల ఎకరాలకు సాగునీరు, తాగు నీరు ఇచ్చే మహత్తరమైన పథకం అన్నారు. 10 వేల క్యూసెక్కుల నీరు కావాలంటే కాలువ వెడల్పు చేయాలన్నారు. ఆయకట్టుకు నీరివ్వాలని, బడ్జెట్లో పిల్ల కాలువలు తవ్వడానికి నిధులు కేటాయింపు జరగాలన్నారు. జిఎన్ఎస్ఎస్, గాలేరు నగరి, వెలుగొండ సంబంధిత ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయించాలన్నారు. వలసపోతున్న రైతులను ఆపాలని, ఆత్మహత్యల నుండి కాపాడాలని, ఉపాధి పనులు పెట్టి వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని.. రాయలసీమ కరువు జిల్లాల పరిస్థితి దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర బడ్జెట్ కేటాయించాలన్నారు. బడ్జెట్ కేటాయింపు తర్వాత భవిష్యత్తు కార్యాచరణ రూపొందిం చుకుంటామన్నారు. సమావే శంలో జిల్లా సహాయ కార్యదర్శిలు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, జిల్లా వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, అనంత నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, సహాయ కార్యదర్శి అలిపిర, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో మౌలిక వసతులు కల్పించండి ..

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్



విశాలాంధ్ర, శింగనమల : మండల పరిధిలోని శివపురం గ్రామంలో సిపిఐ శాఖ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్న యాదవ్ హాజరాయ్యరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో మౌలిక వసతులై న త్రాగినీరు, వీధిలైట్లు విష జ్వరాలు ప్రబలకుండా మురికి కాలువల పరిశు భ్రత, వీధి కొళాయిలు ఏర్పాటు చేయాలని, గ్రామీణ రోడ్లు వేయడం ద్వారా గ్రామాలలో వలసలు పోకుండా పనులు కల్పించడం ప్రభుత్వ రంగ బాధ్యతని, వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే గ్రామాలలో వేసవి కాలం మొదలైనందున మౌలిక వసతులపైన దృష్టి సారించాలని కోరారు. శివపురం గ్రామంలో సిపిఐ గ్రామ కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా ఆదినారాయణ, సహాయ కార్యదర్శులుగా రాముడు, రామాంజనేయులు తొమ్మిది మంది కమిటీ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, భాస్కర్, రాజమ్మ, వేదవతి, భాగ్యలక్ష్మి, రామాంజనమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ

విశాలాంధ్ర, యాడికి : మండల పరిధిలోని చందన గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను అనంత పురం జిల్లా సంయుక్త కలెక్టర్ శివనారాయణశర్మ ,జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి రూప్లా నాయక్ గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ రైతులను వారి సమస్యల గురించి చర్చించారు. అనంతరం రీ సర్వే ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందికి రైతుల సమక్షంలోనే క్షుణ్ణంగా రిసర్వే ప్రక్రియను చేయాలన్నారు. రైతులకు ముందు గానే వారి పొలాల వద్ద జరుగు రీ సర్వే సమాచారాన్ని తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాప్‌రెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల డిప్యూటీ సర్వేయర్ శేష సాయి రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

. శ్రీపురం గ్రామంలో ..

విశాలాంధ్ర, గుత్తి : మండల పరిధి శ్రీపురం గ్రామంలో భూ రీ సర్వేను గురువారం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ రెవిన్యూ అధికారులతో కలిసి ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ముందుగా రెవిన్యూ అధికారులు వారికి స్వాగతం పలికారు. అనంతరం శ్రీపురం గ్రామంలోని భూ రీ సర్వేను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు అందించారు. అలాగే లచ్చాను పల్లి లే అవుట్లను ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఓబిలేసు,రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

విశాలాంధ్ర-తాడిపత్రి : జనావాసాలు ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రూరల్ సీఐ శివ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలం లోని పెట్రోల్ బంకులు, విల్లాసులు తదితర ప్రాంతాలను రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవాసాలు అధికంగా తిరిగే ప్రాంతాలైన పెట్రోల్ బంకుల్లో తప్పక సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విధంగా ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే, ఏవైనా సమస్యలు జరిగిన ప్పుడు సులువుగా ఆ సమస్యలను పరిష్కరించుకోవడానికి సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్ వర్గంతి

విశాలాంధ్ర, పామిడి : చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని టి సి గవర్నమెంట్ హై స్కూల్ గురువారం ఘనంగా బిజెపి నాయకులు విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బిజెపి నాయకులు అంజి నాయక్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ 23-2-1906న కాన్పూర్లో జన్మించారని, తల్లిదండ్రులు జగరాణీదేవి, సీతారాం తివారీలు. కాశీలో విద్యార్థిగా ఉన్నప్పుడు విదేశీవస్తు బహిష్కరణలో భాగంగా తన నాయకత్వంలో జరిగిన ఊరేగింపుపై పోలీసులు దాడిచేసినప్పుడు రాయితో పోలీసును కొట్టడంతో ఆయన్ను బంధించి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు తన పేరు 'ఆజాద్' అనీ, తండ్రిపేరు 'భారత్' అనీ, నివాసం 'చెరసాల' అని ప్రతీకాత్మకంగా జవాబు చెప్పాడు. నాటి నుండీ 'ఆజాద్' అని గుర్తింపు పొందాడని పేర్కొన్నారు. ఆ తర్వాత విప్లవ సంస్థల వైపు మరలి 'ఇండియన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ' లో చేరి ఆర్మీ కమాండర్ ఇన్ చీఫ్ అయ్యాడని చెప్పారు. 27-2-1931న ఆల్ఫ్రెడ్ పార్క్ పోలీసులతో పోరాడుతూ చివరకు తన వద్ద ఒకే ఒక్క గుండు మిగలగా తుపాకీని తన కణతకు గురి పెట్టుకుని కాల్చుకున్నాడు. ప్రాణాలతో పోలీసులకు చిక్కకూడదన్న తన ప్రతిజ్ఞను నెరవేర్చుకోవడం కోసం తనను తాను బలి చేసుకున్నాడు తెలి పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామ్ కుమార్, ఎక్స్ ఆర్మీ లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ కుమార్ స్వామి, హాస్పిటల్ కమిటీ మెంబర్ లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

రైతులు ఈ కేవైసీకి నమోదు చేసుకోండి..

విశాలాంధ్ర, శింగనమల : మండలంలోని రైతులు రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సిబ్బందిని కలిసి పై తేదీల లోపల పంట నమోదు, ఈకేవైసీ పూర్తి చేయించు కోవాలని వ్యవసాయ శాఖ అధికారి అన్వేష్ కుమార్ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 మార్చి 5వ తేదీ నుండి 2025 మార్చి 10వ తేదీ వరకు జాబితా ఆర్ఎస్‌కె లలో డిస్ప్లేసోషల్ ఆడిట్ చేయబడునని, పై విధంగా చేసుకునే వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు వర్తించవన్నారు. రైతులందరూ సూచించిన తేదీ లోపల ఈ కేవైసీ ఈ పంట నమోదు పూర్తి చేసుకోవాలని తెలిపారు.

నేడు, రేపు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర, యాడికి : మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం, శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని ఇన్‌చార్జి ఏఈ రాజా రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కోనుప్పలపాడు సబ్ స్టేషన్లో శుక్రవారం మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా ఆ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. రాయలచెరువు సబ్‌స్టేషన్‌లో శనివారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆయా రోజుల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధించే ఈ అంతరాయాన్ని గమనించి ప్రజలు సహకరించాలని కోరారు.

కనేకల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

విశాలాంధ్ర, కనేకల్ : స్థానిక సంజయ్ నగర్‌లో ఆర్ డి టి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఏటీఎల్ వెంకటేశులు, సీఓ హనుమంతు, సీటీటీ దయానిధి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ, పత్రికా విలేఖరి మధుసూదన్, ప్రభుత్వ వెటర్నరీ సిబ్బంది రంగనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాలి, ఆడపిల్లల్ని మగపిల్లలతో సమానంగా చదివించాలని, సంస్థ సంఘాలు బాగా జరుపుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సంజయ్ నగర్ సీడీసీలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం..

విశాలాంధ్ర,కనేకల్ : కనేకల్ గ్రామంలోన గురువారం లిటిల్ ఏంజెల్ స్కూల్ దగ్గర బుధవారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 40 సంవత్సరాల తర్వాత కలసిన పదవ తరగతి, టెన్త్ క్లాస్ బ్యాచ్ వారి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అనే ఉద్దేశ్యంతో అందరూ కలిసి లిటిల్ ఏంజెల్ స్కూల్ వద్ద 1983-1984 బ్యాచ్‌కు సంబంధించిన స్నేహితులందరూ మొదటి సమావేశం ఏర్పాటు చేయాలని అంశంపై చర్చ చేయడం జరిగిందని తెలిపారు.

ఓపెన్ పరీక్షలకు వసూలు చేస్తున్న కోఆర్డినేటర్ల పై చర్యలు తీసుకోండి

▶ డిప్యూటీ డీఈఓ శ్రీనివాస్‌రావుకు ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : అనంతపురం జిల్లా వ్యాప్తంగా టెన్త్ ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఈఓ శ్రీనివాస్‌రావుకు గురువారం జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా కరువుకు నిలయంగా ఉన్న జిల్లాలో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఓపెన్ కో-ఆర్డినేటర్లపై చర్యలు తీసుకోవాలని మంజునాథ్ డిమాండు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఓపెన్ పరీక్షలు రాసుకోవడానికి 2000 నుంచి 5000 మధ్యలో ఫీజు రుసుము ఉంటే.. నిబంధనలకు విరుద్ధంగా కో-ఆర్డినేటర్లు 15వేల రూపాయల నుంచి 20వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. అదే కాకుండా ప్రస్తుతం హాల్ టికెట్ ఇచ్చే సందర్భంలో కూడా ప్రతి విద్యార్థి నుండి ఐదు వందల నుంచి వెయ్యి వసూలు చేయాలనె టార్గెట్ పెట్టు కోవడం సిగ్గుచేటన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా అనంతపురం నగరం, రాయదుర్గం, తాడపత్రి ప్రాంతంలో ఇంటర్మీడియట్ పదవ తరగతి ఓపెన్ పరీక్షలు జరుగుతున్నాయని విద్యార్థుల నుంచి హాల్ టికెట్ల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్న విషయాన్ని గతంలో కూడా అధికారుల దృష్టికి తీసు కొచ్చామని ప్రస్తుతం తిరిగి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సమీర్ నగర నాయకులు పవన్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బుగ్గ రామలింగేశ్వర రాజరాజేశ్వరి రథోత్సవం

విశాలాంధ్ర-తాడిపత్రి: పెన్నా నది ఒడ్డున వెలిసిన, దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ బుగ్గ రామలింగేశ్వర, రాజ రాజేశ్వరి దేవి స్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం వేకువజామునే పురోహితులు శ్రీ బుగ్గ రామలింగేశ్వర, రాజరాజేశ్వరి స్వామి వార్లకు అభిషేకాలు, పుష్ప లంకరణ, కుంకుమార్చన, మంగళ హారతి నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అశేష జనవాహిని మధ్య శివ పార్వతులకు కళ్యాణం జరిపించారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం 4 గంటల నుండి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించి, రథోత్సవం నిర్వహించారు. భక్తులు ఓం నమశ్శివాయ, ఓం నమశ్శివాయ, హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణ ఉచ్చరిస్తూ రథాన్ని లాగుతూ తన్మయత్వం చెందారు. అశేష జనవాహిని పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణ సీఐ సాయి ప్రసాద్ ఎలాంటి అవాంఛన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా జంబణ్ణ తాత రథోత్సవం

విశాలాంధ్ర, డీ.హీరేహాల్ : మండలంలోని పులకుర్తి గ్రామంలో వెలసిన శ్రీ సద్గురు జంబణ్ణ తాత రథోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా మహాశివరాత్రి సందర్భంగా రెండు రోజులపాటు ఆలయంలో ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మొదటిరోజు బుధవారం ఆలయ ప్రధానార్చకులు కెహెచ్ఎం మల్లికార్జున స్వామి ఆలయ పెద్దలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయంలో హెూమం , స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సాయం కాలం ప్రత్యేకంగా స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. రాత్రి నుండి తెల్లవారే వరకు భజనలు చేశారు. గురువారం తెల్లవారుజామునే ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు, ఉదయం నుండి భక్తులు పెద్దఎత్తున ఆలయానికి చేరుకొని స్వామివారికి పూజలు చేపట్టారు. సాయంకాలం సద్గురు శ్రీజంబణ్ణ తాత రథాన్ని భారీ గజమాలతో అలంకరించి డప్పు వాయిద్యాల నడుమ రథాన్ని ఊరేగించారు. ఆంధ్ర, కర్ణాటక నుండి భక్తులు భారీఎత్తున తరలివచ్చారు. రథోత్సవానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అన్నదానం ఏర్పాటు చేసింది. ఎస్ఐ గురు ప్రసాద్‌రెడ్డి.. గట్టి బందోబస్తు చేపట్టారు.

గ్రామీణ సాంప్రదాయ పోటీలను కాపాడుకుందాం..

ఎమ్మెల్యే పరిటాల సునీత
విజేతలకు నగదు బహుమతుల అందజేత

విశాలాంధ్ర, ఆత్మకూరు : గ్రామీణ ప్రాంత సాంప్రదాయ పోటీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు తరుపున శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరయ్యారు. ముందుగా గ్రామస్థులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత రాతిదూలం లాగుడు పోటీలను వీక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఎద్దు రాతి దూలాన్ని లాగుతుండగా ఈలలు, కేకలు వేస్తూ అక్కడున్న వారు ఉత్సాహపరిచారు. విజేతలకు ఎమ్మెల్యే సునీత బహుమతులు ప్రదానం చేశారు. తోపుదుర్తి చెన్నప్ప గారి ఎద్లకు మొదటి బహుమతిగా రూ.50వేలు, గార్లదిన్నె రామాంజనేయులు గారి ఎద్లకు 2వ బహుమతిగా రూ.40వేలు, కట్టకిందపల్లి ఆచారి గారి ఎద్లకు 3వ బహుమతిగారూ.30వేలు, సోమలదొడ్డి రామసుబ్బారెడ్డి గారి ఎద్లకు 4వ బహుమతిగా రూ.20 వేలు, ధర్మవరం రవీంద్రారెడ్డి గారి ఎద్లకు 5వ బహుమతిగా రూ.10వేల చొప్పున అందజేశారు. పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఘనంగా సత్కరించారు. గ్రామస్థులు ఐక్యంగా పండుగలు, ఇలాంటి పోటీలు నిర్వహించుకోవాలని సూచించారు.

కూటమి పాలనలో పరాకాష్టకు కక్షసాధింపు చర్యలు

▶ వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



విశాలాంధ్ర బ్యూరో అనంతపురం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని కక్షసాధింపుల్లో మాత్రం సఫలం అవుతోందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్‌పై ఆయన స్పందించారు. గురువారం తన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ రాజకీయ పార్టీ కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కనీసం ప్రాథమిక విచారణ చేయడాకుండా రాత్రికి రాత్రే పోసానిని అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. 26వ తేదీ రాత్రి అరెస్ట్ చేసి నోటీసులో మాత్రం 27వ తేదీ రాత్రి అరెస్ట్ చేసినట్లు ఎలా పేర్కొంటారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం తన కక్షసాధింపుల కోసం వ్యవస్థలను వాడుకుంటోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. పోలీసుల తీరుపై సాక్షాత్తూ హైకోర్టు మొట్టికాయలు వేస్తున్నా వారిలో మార్పు రాకపోవడం బాధాకరమని తెలిపారు.

9 నెలలుగా పాలనలో వైఫల్యం చెందుతున్న కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. కూటమిలోని పార్టీలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని.. ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతూ కక్షసాధింపు చర్యలకు పరాకాష్టకు చేరుస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయని హెచ్చరించారు.

కనుల పండువగా శివపార్వతుల కల్యాణోత్సవం

హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కుటుంబం

విశాలాంధ్ర, శింగనమల : మహాశివరాత్రి పండుగ సందర్భంగా శింగనమల భవాని శంకర ఆలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి, బండారు రవికుమార్ వారి కుటుంబ సభ్యులతో శివపార్వతుల విగ్రహాలు, పట్టువస్త్రాలు, బంగారు మంగళ సూత్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం శివ పార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నియోజకవర్గ ప్రజలపై స్వామివారి కృపా కటాక్షాలుండాలని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, భవాని శంకరులను ప్రార్థించానన్నారు. ప్రజలందరికీ ఎమ్మెల్యే మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

మార్చి 1న అనంతలక్ష్మి వార్షికోత్సవ వేడుకలు..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల 17వ వార్షికోత్సవ వేడుకలు మార్చి 1న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ ఎం. రమేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఫౌండేషన్ డైరెక్టర్ కె.లక్ష్మీనారాయణ, ఎస్.కన్నయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ వాటర్ రిసోర్స్ మినిస్ట్రీ అడ్వైజర్, జేఎన్టీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య హాజరు కానున్నారని అన్నారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి.

సరిహద్దుకు చేరిన తుంగభద్ర జలాలు

విశాలాంధ్ర, బొమ్మనహాల్ : తుంగభద్ర జలాశయం నుంచి హెచ్ఎల్‌సీకి రెండో సారి మంగళవారం సాయంత్రం విడుదల చేశారు. ఆ నీరు గురువారం కర్ణాటక దాటుకుని బొమ్మనహాళ్ సరిహద్దులోని 105 కి.మీ. వద్దకు గురువారం తెల్లవారుజామున తుంగభద్ర జలాలు చేరుకున్నాయి. జిబిసి పంటల రక్షణకు నీటిని ఇవ్వాలని మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు చొరవతో కేసి కెనాల్ వాటా నీటిని 0.5 టిఎంసి నీటిని విడుదల చేశారు. గురువారం తెల్లవారుజామున బొమ్మనహాళ్ సరిహద్దుకు చేరుకున్నాయి. కాలవలో ముళ్ళ కంపలు అడ్డు లేకుండా హెచ్ఎల్‌సి సిబ్బంది తొలగించారు. సాయంత్రానికి సరిహద్దులో 600 క్యూసెక్కులు వస్తున్నట్లు హెచ్ఎల్సీ జేఈ అల్తాఫ్ తెలిపారు. గురువారం సాయంత్రానికి మైలాపురం గ్రామం వద్ద 124 కిలోమీటర్ వద్దకు వేగంగా చేరుకున్నాయి.

ఉత్సాహంగా ఓపెన్ సెటిల్ టోర్నీ

విశాలాంధ్ర, గార్లదిన్నె, మండలం పరిధిలోని కల్లూరు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా అయ్యప్ప మెమోరియల్ కల్లూరు ఆర్ఎస్‌లో రాయల్ సీమ ఓపెన్ షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ కార్యనిర్వాహకులు తెలుగు యువత అధికార ప్రతినిధి మధు, టిఎన్ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, గణేష్, సాయి తేజల ఆధ్వర్యంలో ముఖ్య అతిథి ఎస్సై మహమ్మద్ గౌస్ టోర్నమెంట్‌ని ప్రారంభించారు. యువకులతో కలిసి షటిల్ ఆడి ప్రోత్సహించాడు. ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.7 వేలు, తృతీయ బహుమతి రూ.5 వేలు, నాలుగవ బహుమతి రూ.2 వేలు ఇచ్చారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీ రియల్ ఎస్టేట్ ఇప్పి నరసింహ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీరువాల శివ, ఎల్ఐసి ఆదినారాయణ, సాయి, బషీర్ అంజిలు సహాయ సహకారాలు అందజేశారు.

బ్రిటీష్ వారిని హడలెత్తించిన చంద్రశేఖర్ ఆజాద్

విశాలాంధ్ర, గుత్తి : పట్టణ ఫుట్‌బాల్ మైదానంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో గురువారం పెన్షనర్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్ర పటానికి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు సెక్రెటరీ రామ్‌మోహన్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ చంద్రశేఖర్ ఆజాద్ అసలు పేరు చంద్రశేఖర్ సీతారాం తివారి. బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్ళు పరిగెత్తించి దేశ స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటం చేసిన వీరుడు. అరెస్ట్ అయినప్పుడు కోర్టులో మేజిస్ట్రేట్ పేరు అడిగినప్పుడు ఆజాద్ అని గట్టిగా అరిచి చెప్పడంతో మెజిస్ట్రేట్ వీరికి 15 కొరడా దెబ్బలు విధించారు.కాని నెహ్రూ ఏమి సమాధానం చెప్పకపోవడంతో మిగిలిన తన స్నేహితులతో వారిని విడిపించడానికి చర్చలు జరుగుతున్న సమయంలో పోలీసులు మారు వేషాలలో ఉండడం గమనించి తన వద్ద ఉన్న తుపాకితో ముగ్గురు పోలీసులను హతమార్చి మిగిలి ఉన్న నాల్గవ బుల్లెట్‌తో కాల్చుకుని. ఫిబ్రవరి 27న 1931లో వీరమరణం పొందారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, సెక్రెటరీ రామమోహన్, నారాయణరెడ్డి, షైక్షా వలి, శామ్యూల్, చెన్నారెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, నారాయణశెట్టి, దేవదాసు, సరోజ పాల్గొన్నారు.

పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి...

కలెక్టర్ టి.ఎస్. చేతన్

విశాలాంధ్ర పుట్టపర్తి: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఎన్.హెచ్ 342, ఎన్ హెచ్ 716 జి, జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమిలబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రారంభమైన పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా మండలాల్లో జరిగిన పురోగతి పెండింగ్ పనుల పై ఆయా శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్ 342, ప్యాకేజ్ 1:బుక్కపట్నం మండలం సిద్ధారాంపురం గ్రామం, పెదబల్లి మరియు బుదిలి మధ్యవర్తిత్వాలు పెండింగ్‌లో ఉన్నాయి. అన్ని మధ్యవర్తిత్వాలను తనిఖీ చేయడానికి పెండింగ్‌లో ఉన్న మూడు మధ్యవర్తిత్వాలు స్పష్టంగా ఉండాలి. బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారి పల్లి గ్రామంలో అదనపు భూమి లభ్యత ఉంది. రెండు రోజుల పాటు అదనపు భూమిని అందించడానికి. భూమి లభ్యతను తనిఖీ చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ప్యాకేజ్, పుట్టపర్తి తహశీల్దార్ పెదబల్లి, కప్పలబండ అనుబంధాలు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రతిపాదన లను కార్యాల యానికి పంపాలని ఆదేశించారు.ఐ వోల్టేజ్ విద్యుత్ లైన్ మార్పు ప్రారంభమైందనీ, మూడు షిఫ్టింగ్ లైన్లకు ఎటువంటి సమస్య లేదన్నారు. సెట్టిపల్లి గ్రామ అదనపు నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కదిరి ఆర్డీవో శర్మ, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ధర్మవరం ఆర్డీవో మహేష్ సంబంధిత శాఖ అధికారులు, చిలమత్తూరు, బుక్కపట్నం, గోరంట్ల, హిందూపురం, ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

సింగల్ ఫ్లేస్ విద్యుత్ కల్పించాలని రైతుల ఆవేదన

విశాలాంధ్ర గుడిబండ : మండల వ్యాప్తంగా గత వైకాపా ప్రభుత్వంలో బోరుబావుల మోటార్లకు మీటర్లు బిగించడంతో పొలాల్లోని విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో చీకట్లోనే మగ్గుతున్నారు. రాత్రిపూట బోరు బావులకు విద్యుత్ సరఫరా చేయడంతో పంట పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని రైతులు గుడిబండ కదురప్ప, జంబలబండ కృష్ణప్ప, కొంకల్లు విష్ణువర్ధన్, చిగతుర్పీ, తిమ్మన్న, కృష్ణమూర్తి,మాట్లాడుతూ గత ప్రభుత్వం లో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం వల్ల రైతు పంట పొలాలలో విద్యుత్ దీపాలు వెలుగు కోసం వేసుకున్న విద్యుత్ దీపాలు వెలగడం లేదని వెలుతురు లేకపోవడంతో రాత్రి సమయంలో వన్యప్రాణుల బెడద ఎక్కువైందని అలాగే విష జంతువులు బారినపడి రైతులు ప్రాణాలు కోపోవాల్సిం దని ,ప్రభుత్వం స్పందించి సింగల్ ఫేస్ విద్యుత్ సౌకర్యం పంట పొలాలకు కల్పించి వెలుగు నింపాలని కోరుతున్నారు.

ప్రమాదవశాత్తు మహిళా కూలి మృతి..

విశాలంధ్ర, ఒడిసి రూరల్ .. దినసరి బేల్దారి కూలి పనికి వెళ్లిన అనురాధ (40)పై ప్రమాదవశాత్తు రాతి కప్పు విరిగి మీద పడడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది, మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన అనురాధ ఈమె భర్త వెంకటేష్ రోజువారి బేల్దారి కూలి పనులకు వెళ్లి జీవనం చేసుకునేవారు, గురువారం ఇనగలూరు గ్రామం వద్ద భార్యాభర్తలిద్దరూ బేల్దారి పని చేస్తుండగా ప్రమాదవశాత్తు రాతి కప్పు విరిగి అనురాధ పై పడడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది, మృతురాలికి భర్త కుమారుడు ఉన్నారు,

అన్నా క్యాంటీన్ ద్వారా నాణ్యత గల భోజనం అందించండి

మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

విశాలాంధ్ర. ధర్మవరం : పట్టణములో ఉన్నటువంటి రెండు అన్నా క్యాంటీన్లలో పేద ప్రజలకు నాణ్యత గల భోజనం, అల్పాహారం తప్పక అందించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని అన్నా క్యాంటీన్లను ఆకస్మికంగా తనిఖీ చేశా రు. తదుపరి అన్నా క్యాంటీన్‌లో ఉన్న పదార్థాలను పరిశీలిం చారు. అల్పాహారం నాణ్యతగా ఉందా? లేదా? అని కూడా రుచి చూశా రు. మున్సిపల్ ఆఫీస్ ద్వారా వాటర్ సక్రమంగా పంపిణీ అవుతోందా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ విషయంలో అన్నా క్యాంటీన్ సిబ్బంది శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం క్యాంటీన్లో టిఫిన్ తింటున్న వ్యక్తులతో నేరుగా మాట్లాడి, నాణ్యత ఎలా ఉంది? అన్న విషయాన్ని అడిగి తెలుసు కున్నారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వరి పొలాల పరిశీలన

విశాలాంధ్ర-నంబులపూలకుంట : వరి పంటను డిసెం బర్, జనవరిలో సాగు చేసిన వంటలమ్మె తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే.రామసుబ్బయ్య, వ్యవసాయ పరిశోధన స్థానం డాక్టర్ ఎస్ రమేష్ నాయక్ రైతులకు సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రస్తుతం వరి సాగు పిలక దశ నుండి వెన్ను దశ వరకు ఉన్నదన్నారు. వరి తర్వాత వరి సాగు చేసే రైతులు సరైన ఎరువులు యాజమాన్యం పాటిం చడంలేదని, అందువలన వరి పంట పెరుగుదల తక్కువగా ఉండి పొటాషియం, జింకులోపం అధికంగా కనిపించుచున్నదన్నారు. పొటాషియం లోపం నివారణకు 5.0 గ్రాములు పొటాషియం నైట్రేట్ లీడర్ నీటిలో పిచికారి చేయవలెనని, జింక్ లోపం నివారణకు జింక్ సల్ఫేట్ 2.0 గ్రాములు లీటర్ నీటికి పిచికారి చేయాలన్నారు. వరిలో పిలక దశలో 50 కేజీల యూరియా ఎకరానికి వాడాలన్నారు. వెన్ను దశలో 50 కేజీల యూరియా ప్లస్ 25 కిలోల పొటాష్ ఎరువు ఎకరానికి వాడాలని,కాండం తొలుచు పురుగు మరియు ఆకు ముడత నివారణకు కోరాజిన్ 0.3 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. యాజమాన్య పద్ధతులు పాటిస్తే వరి సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి, వ్యవసాయ అసిస్టెంట్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణంపై దిగ్భ్రాంతి

- గాయపడిన మరో యువకుడికి మెరుగైన వైద్యమందించండి ..
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి సవిత

విశాలాంధ్ర. పెనుకొండ .. కర్నాటకలోని దొమ్మితి మరి గ్రామం వద్ద బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో రొద్దం మండలానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రొద్దం మండలానికి చెందిన చరణ్(18), తిరుమలేష్(20), భరత్ బుధవారం రాత్రి లేపాక్షి కి జబర్దస్త్ టీం ను చూడడానికి బైకులో వెళుతూ మార్గం మధ్యలో కర్నాటక రాష్ట్రానికి చెందిన దొమ్మితిమర్రి గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదానికి గురవ్వడం బాధాకరం అన్నారు. ఈ దుర్ఘటనలో చరణ్(18), తిరుమలేష్(20) దుర్మరణం పాలవ్వడంపై మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భరత్‌కు మెరుగైన వైద్య మందించాలని హిందూపురంలోని ఏఆర్ ఆసుపత్రి వైద్యులకు ఫోన్‌లో మంత్రి ఆదేశించారు. ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని వాహనం ఆచూకీ కనుగొని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు మంత్రి సవిత ఆదేశించారు.

బాలికను మోసగించిన యువకునిపై పోక్సో కేసు

విశాలాంధ్ర - అగళి : మైనర్ బాలికను మోసం చెసిన కేసులో మధు అనే యువకునిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. మండలంలోని జంగమారనహళ్లి గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక తప్పి పోయిన సంఘటనలో ఆమె తల్లి ఫిర్యాదు మేరకు ఈ నెల 14 న అగళి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసుగా నమోదు చేసి సదరు తప్పి పోయిన అమ్మాయి ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టగా ఆమె మైనర్ బాలిక అని తెలిందని బాలికను మడకశిర పట్టణానికి చెందిన మధు అనే యువకుడు ప్రేమ పేరుతో తీసుకొని వెళ్లడని తేలడంతో అతని పై పోక్సో కేసు నమోదు చేసి సదరు వ్యక్తి నీ మడకశిర కోర్టు జెఎఫ్ సిఎం ముందు హాజరు పరిచగా కోర్టు వారు 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

వైభవంగా చంద్రమౌళేశ్వర స్వామి రథోస్తవం

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని చౌళూరు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తుల మధ్యన శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి వారి రథోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంను ఆనాటి నుండి స్వర్గీయ చౌళూరు రామకృష్ణ రెడ్డి కార్యక్రంను ఆరంభం నుండి ముందు నిలబడి జరిపించేవాడు. ప్రస్తుతము కూడా చౌళూరు మధుమతి రెడ్డి ముందుండి నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముగిసిన కాటి కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర, తాడిమర్రి .. భక్తజన సందోహం మధ్యఅగ్ని గుండ ప్రవేశం.. శివనామ స్మరణతో మార్మోగిన ఇంద్రకీలా పర్వతం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ కాటి కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. గురువారం స్వామివారి ఉత్సవ విగ్రహా లను ఊరేగింపుగా ఆలయానికి తరలించి అగ్నిగుండ ప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం జరిగిన గొడవలను దృష్టిలో పెట్టుకొని ఎస్పీ వి.రత్న ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, కలెక్టర్ చేతన్ ధర్మవరం ఆర్డీవో మహేష్‌కుమార్ పోలీసులు పాల్గొన్నారు.

హర హర అదిగదిగో వీరభద్రుని వైభోగం..

ఘనంగా శివపార్వతుల బ్రహ్మరథోత్సవం. జన సేంద్రమైన లేపాక్షి ఆలయం హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు..

విశాలాంధ్ర, లేపాక్షి : కష్టాలను తీర్చే మహాశివ ఏడాదికి ఒకసారి నీ బ్రహ్మరథోత్సవం కమనీయపర్వం చల్లగా చూస్తే ఏటా నీ వైభవానికి పాత్రులమైతామయ్యా పిల్ల పాపలతో నీ సన్నిధికి అంటూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ వేలాదిమంది కేరింతల కొడుతూ అడుగడుగునా పూలు పళ్ళు రథంపై విసిరి తమ భక్తిని చాటుకున్నారు. శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శివపార్వతుల బ్రహ్మరథోత్సవం అత్యంత శోభాయ మానంగా బస్టాండు నుండి ఎగువపేట రామమందిరం వరకు రథోత్సవం 2 గంటల పాటు కొనసాగింది. ఆలయంలో శివపార్వతులను ప్రత్యేకంగా అలంకరించి విశేషంగా పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్, ఆలయ కార్యనిర్వహణా ధికారి నరసింహమూర్తి పర్యవేక్షణలో ఆగమికులు సునీలశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలను, హెూమాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మహామంగళరాతి ఇచ్చి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆలయం నుండి సాంప్రదాయకంగా బ్రహ్మరథోత్సవం వరకు బ్రాహ్మణులు పల్లకి సేవలో మంగళ వాయిద్యాలు, మేళతాళాలతో తీసుకు వచ్చారు. అనంతరం రథోత్సవంలో శివపార్వతులను కూర్చోపెట్టి పూజలు నిర్వహించి అర్చకులు ప్రజా ప్రతినిధులు నాయకులు ఊరేగింపును ప్రారంభించారు. వేలాది మంది భక్తుల నడుమ సాగిన శివపార్వతులు ఊరేగింపు అత్యంత వైభవంగా కొనసాగింది. సాయంత్రం ధూళోత్సవంను నిర్వహించారు. ఉదయం అభి షేకార్చనలు, రథసంప్రోక్షణ, ధవనోత్సవం. తీర్థప్రసాదాలు, మహామంగళ హారతి తదితర కార్యక్రామలను ఘనంగా నిర్వహించారు. అయితే ఏడాది ఎప్పుడు లేని విధంగా చైర్మన్ రమా నందన్ ప్రత్యేక చొరవతో వీరభద్ర దుర్గ అమ్మ వాళ్ళ అలంకరణ పెద్ద ఎత్తున భక్తులు ఆకర్షించు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదినారాయణ జనసేన పార్టీ హిందూపురం ఇన్చార్జ్ ఆకుల ఉమేష్ వైఎస్ఆర్సిపి నాయకుడు వేణు రెడ్డి మున్సిపల్ చైర్మన్ రమేష్ టిడిపి మండల కన్వీనర్ జయప్ప వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నిసార్ జనసేన నాయకులు లోకేష్ బాలాజీ బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి మాజీ ఎంపీపీ ఆనంద్‌కుమార్ రథోత్సవం ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలను అందించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం

విశాలాంధ్ర, ధర్మవరం : ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలను అందించే విధంగా వైద్యులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజ్ బేగం తెలిపారు. గురువారం ఆకస్మికంగా పట్టణంలోని సాయి నగర్, దుర్గానగర్, కొత్తపేట, గాంధీ నగర్, శివానగర్లలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్లను తనిఖీ చేశారు. పలు రికార్డులను, హాజరు పట్టికను పరిశీలించారు. తదుపరి వారు మాట్లాడుతూ ఎన్‌సిడిసిడి సర్వేలపై నూరు శాతం పని చేయాలని తెలిపారు. ఎమర్జెన్సీ రికార్డ్సును ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, మందుల స్టాక్ రికార్డ్స్, వ్యాధి నిరోధక టీకాల నిల్వలపై శ్రద్ధ కనపరచాలని తెలిపారు. రోగులతో వైద్య చికిత్సల పట్ల ఆరా తీశారు. రోగులకు వైద్యం అందించుటలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్బన్ హెల్త్ సెంటర్లు మంచి గుర్తింపు తెచ్చేలా, సమన్వయంతో అధికారులు సిబ్బంది పనిచేయా లని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. సెల్వియా సాల్మన్ పాల్గొన్నారు.

నాట్యం అనేది భగవంతుడిచ్చిన వరం

విశాలాంధ్ర, ధర్మవరం : నాట్యం అనేది భగవంతుడు ఇచ్చిన ఒక వరం లాంటిదని పట్టణ ప్రముఖులు, ప్రముఖ దాత సంధా రాఘవ తెలిపారు. గురువారం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి దేవస్థానంలో నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తొలుత కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మానస నృత్య కళా కేంద్రంలో శిక్షణ పొందిన 20 మంది చిన్నారులు గురువు మానస ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పటికే జిల్లాలు, రాష్ట్రాలలో మా నాట్య ప్రదర్శన ఇచ్చామన్నారు. తెలిపారు. తదుపరి చందా రాఘవ తో పాటు జింకా పురుషోత్తం, దేవస్థానం అర్చకులు ధనుంజయ చేతులమీదుగా గురువు మానసను సన్మానించారు. అనంతరం చిన్నారులకు మెమొంటో ఇస్తూ అభినందించారు.

అబ్బురపరిచిన నాట్య ప్రదర్శన..

విశాలాంధ్ర, ధర్మవరం : పట్టణంలోని శివానగర్లో గల బ్రహ్మంగారి ఆలయంలో శివకళ్యాణ ఉత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీ లలిత నాట్య కళానికేతన్ విద్యార్థులు నిర్వహించిన నాట్య ప్రదర్శన అందరినీ అబ్బురపరిచిందని గురువు బాబు బాలాజీ ,రామ లాలీత్య తెలిపారు. దాదాపు 20 మందికిపైగా ఈ నాట్య ప్రదర్శన చేసిన తీరు భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ కమిటీ అధ్యక్షులు ఓబులేసు మాట్లాడుతూ ఈనాట్య ప్రదర్శన ఎంతో సంతోషదాయకమని, హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించడం శుభదాయకమని తెలిపారు. తదుపరి చిన్నా రులకు బహుమతులను పంపిణీ చేస్తూ, గురువులను సన్మానించారు.

రోగులకు సేవ చేయుటలోనే సంతృప్తి

విశాలాంధ్ర, ధర్మవరం: రోగులకు సేవ చేయుటలోనే సంతృప్తి తో పాటు సంతోషం కలదని సత్యసాయి సేవ సమితి-2 సుబ్బదాసు భజన మందిరం నిర్వాహకులు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల 110 మంది రోగులకు పాలు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. దాత ఎక్కాల సత్యనారా యణ కుటుంబ సభ్యు లకు నిర్వాహకులు కృతజ్ఞతలను తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి మాట్లాడుతూ సుబ్బభజన మందిరం వారు చేస్తున్న సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.

అభాగ్యలకు అన్న వితరణ

విశాలాంధ్ర, ధర్మవరం : పట్టణంలో రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురంకి చెందిన మహతి పుట్టినరోజు సందర్భంగా తరిమెల భాగ్యలక్ష్మి సహకారంతో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టు పక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానం చేశామని ట్రస్ట్ సభ్యు లు, సమాజ సేవకులు జయ శంకర్ తెలిపారు. దాత ఉదయ్ కుమార్ మాట్లాడుతూ అభాగ్యు లకు అన్నదానం చేయడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు, వర్ధంతి, మనకు ఉన్న దాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు అన్నదానం, రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146 లేదా 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ట్రస్టు సభ్యులు.. జయప్రకాష్, నాగరాజు, శంకర్ పాల్గొన్నారు.

పదిలో మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యం

విశాలాంధ్ర, కదిరి : పదిలో పదిలంగా మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు యమ్మనూరి వెంకటాచలం తెలిపారు. మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థులు కష్టపడుతూ ఇష్టంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాదించవచ్చన్నారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు రాత్రింబవళ్లు పుస్తకాలతో కుస్తీ పట్టడం కాదని ప్రణాళికతో చదవాలని కోరారు. ప్రతిరోజు ప్రశ్న పత్రం ఎలా రాయాలి?ఏ పాఠ్యంశాలపై పట్టు సాధించాలి?ఎలాంటి ప్రణాళికతో చదవాలో తెలియజేయడమే కాకుండా పాఠ్యాంశాలలోని సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నట్లు తెలిపారు.

పి.ఎం.డి.ఎస్ పంటలతో నేలకు సారం

విశాలాంధ్ర, అమరాపురం : ప్రకృతి వ్యవసాయ శాఖ శ్రీ సత్యసాయి జిల్లా డి.పి.ఎం. లక్ష్మణ్ నాయక్ సర్ ఆదేశాల మేరకు.పి.ఎం.డి.ఎస్ పంటలతో రైతులు మెరుగైన లాబాలు పొందడమే కాకుండా నేలలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుదళ ఈ పి.ఎం.డి.ఎస్ పంటలకు ఉంది అని ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇంచార్జ్ రమేష్ తెలియచేసారు స్థానిక అమరాపురం మండలంలో గల వలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు బసవరాజు, పి.ఎం.డి.ఎస్‌లో సాగు చేస్తున్న పొలాలను డివిజన్ ఇంచార్జ్ రమేష్ యూనిట్ ఇంచార్జ్ సి.దేవిరమ్మ, సిభంది ఐసీఆర్పీ మంజుల, రోహిత్, గురువారం పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ సిభంది మాట్లాడుతూ బీడు భూములలో కంది, అలసంద, సజ్జ, ఆముదం, అనుములు వంటి ప్రధాన పంటలు వేసి వీటిటో పాటు ఇరవై ఐదు రకాల జీవవైవిధ్య పంటల విత్తనాలను రైతులతో వేయించారు. పి.ఎం.డి.ఎస్. పంటల ద్వారానే నేల సారవంతం అవుతుందని తద్వారా వచ్చే ఖరీఫ్ కాలంలో సాగు చేసే పంటలలో దిగుబడి బాగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్ సర్, యూనిట్ ఇంచార్జ్ దేవిరమ్మ, మంజుల, రోహిత్ పలుగొన్నారు.

సింగల్ ఫ్లేస్ విద్యుత్ కల్పించాలి..

విశాలాంధ్ర, గుడిబండ : మండల వ్యాప్తంగా గత వైసీపీ ప్రభుత్వంలో బోరుబావుల మోటార్లకు మీటర్లు బిగించడంతో పొలాల్లోని విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో చీకట్లోనే మగ్గుతున్నారు. రాత్రిపూట బోరు బావులకు విద్యుత్ సరఫరా చేయడంతో పంట పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. మండలంలోని రైతులు గుడిబండ కదురప్ప, జంబలబండ కృష్ణప్ప, కొంకల్లు విష్ణువర్ధన్, చిగతుర్పీ, తిమ్మన్న, కృష్ణమూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం వల్ల రైతు పంట పొలాలలో విద్యుత్ దీపాలు వెలుగు కోసం వేసుకున్న విద్యుత్ దీపాలు వెలగడం లేదని వెలుతురు లేకపోవడంతో రాత్రి సమయంలో వన్యప్రాణుల బెడద ఎక్కువైందని, అలాగే విష జంతువులు బారినపడి రైతులు ప్రాణాలు కోపోవాల్సిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సింగల్ ఫేస్ విద్యుత్ సౌకర్యం పంట పొలాలకు కల్పించి వెలుగు ను నింపాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

బాలికను మోసగించిన యువకునిపై పోక్సో కేసు నమోదు ..

విశాలాంధ్ర-అగళి : బాలికను మోసం చెసిన కేసులో మధు అనే యువకునిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. జంగమారనహళ్లి గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక తప్పి పోయిన సంఘటనలో ఆమె తల్లి ఫిర్యాదు మేరకు ఈ నెల 14న అగళి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. బాలికను మడకశిర పట్టణానికి చెందిన మధు ప్రేమ పేరుతో తీసుకొని వెళ్లడని తేలడంతో అతనిపై పోక్సో కేసు నమోదు చేసి మడకశిర కోర్టు జె ఎఫ్ సిఎం ముందు హాజరుపరిచగా హాజరు చేశామన్నారు. జడ్జి 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

వైభవపేతం సాహిత్య సాంస్కృతిక కళా సంబరాలు

విశాలాంధ్ర, చిలమత్తూర్ : కోడికొండ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డి సుధాకర్ అధ్యక్షతన గ్రామం లోని శ్రీ పంచనందీశ్వరస్వామి దేవస్థానం వద్ద నిర్వహించిన సాహిత్య సాంస్కృతిక కళా సంబరాలు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ నేపథ్యంలో 80 మంది కళాకారులు నృత్యాలతో పాటలతో నాటికలతో ప్రజల్ని మైమరిపించారు, కళాకారుల కళతో పంచనందీశ్వర స్వామి దేవాలయం శివనామస్మరణతో మార్మోగింది. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసాపత్రం, మెమెంటో, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఫౌండేషన్ సభ్యులు అశోక్ కుమార్,శ్రీనివాసులు, ధనాశి ఉషారాణి, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం,కవులు కళాకారుల పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర, గోరంట్ల .. బెంగళూరు - హైదరాబాద్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు. బుధవారం రాత్రి లో నడుచుకొని వెళుతున్న మతిస్థిమితం లేని వ్యక్తిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. అతనిపై రాత్రి వాహనాలు వెళ్లడంతో మృతదేహం నుజ్జు నుజ్జు అయింది. అయితే 25 నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగి, కొంత కాలంగా మతిస్థిమితం లేని, వ్యక్తి యాచిస్తూ తిరుతున్నాడనీ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం..

విశాలాంధ్ర, బుక్కపట్నం .. పంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీటికి ఎటు వంటి ఇబ్బందులు లేకుండా చూడడమే తమ ధ్యేయమని మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి రాజు తెలిపారు. గురువారం మండల కేంద్రం లోని న్యూ ఇందిరానగర్‌లో నూతన బోర్ వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని సరౌండింగ్ పైప్లైన్ ఏర్పాటుచేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సాదిక్ భాషా, సిబ్బంది వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హెూటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర, గోరంట్ల .. ప్రజల ఆరోగ్యాన్ని హాని కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ తస్లీమ్ హెచ్చరించారు. పాల సముద్రం క్రాస్‌లోని ఓ హెూటల్లో బజ్జీలు విక్రయించే క్రమంలో ఓ బజ్జీలో జెర్రి కనిపించిందని జగదీశ్ అనే వ్యక్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం ఫుడ్ సేఫ్టీ అధికారులు హెూటళ్ళను తనిఖీ చేశారు, ఈ సందర్భంగా నాణ్యత పాటించాలని, విషపురుగులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు,అలాగే నోటీసులు జారీ చేశారు.

కేకాతి క్రాస్‌లో రెండు కార్లు ఢీ

విశాలాంధ్ర గుడిబండ .. మండలం పరిధిలోని కేకాతి క్రాస్‌లో గురువారం సాయంత్రం రెండు కార్లు ఢీకొన్నాయి. అమరాపురం నుండి హిందూపురం వెళుతున్న స్విఫ్ట్ డిజైర్ కారు కేకాతి క్రాస్ రెండు ద్విచక్ర వాహనాలను తప్పించబోయి హిందూపురం నుండి అమరాపురం వెళుతున్న టాటా నెక్సన్ కారుని ఢీ కొట్టుకున్నట్లు గుడిబండ ఎస్సై రాజ కుళ్ళయప, ఏఎస్ఐ రమణ తెలిపారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ మాకు వచ్చిన సమాచారం మేరకు ఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించగా వాహన దారులు అతివేగంతో ప్రయాణించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని ద్విచక్ర వాహనం వెళ్లే వ్యక్తులు జాగ్రత్తగా రోడ్డుకు ఎడమ వైపే ద్విచక్ర వాహనాలు వెళ్లాలని సూచించారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిపారు.

28న కౌన్సిల్ సమావేశం..

మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి

విశాలాంధ్ర, ధర్మవరం:: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఈనెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్‌లో అత్యవసర సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో పట్టణంలోని పలు సమస్యలను, అజెండాలోని పలు అంశాలపై చర్చించి కౌన్సిలర్ల ఆమోదం పొందడం జరుగు తుందని తెలిపారు. ఎండాకాలం ఉన్నందున తాగునీటి కొరత, విద్యుత్ అంశాలపె చర్చిస్తామని వెల్లడించారు.

వాహనాలకు 1వ తేదీ వేలం

విశాలాంధ్ర ధర్మవరం : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రక్కనే కల రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ మద్యం కేసులో పట్టుబడిన వాహనాలను మార్చి 1వ తేదీన స్టేషన్ ఆవరణ లో బహిరంగ వేలం వేయనున్నట్లు గురువారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.చంద్రమణి ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు బహిరంగ వేళలో పాల్గొనవచ్చునని తెలిపారు. వేలం ముగిసిన అనంతరం హెచ్చుపాటదారులకు వాహనాలను ఇవ్వడంతో పాటు నిబంధనల మేరకు వాహనాలకు నూతన రికార్డులు అందజేస్తామని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 28, ఫిబ్రవరి 2025

తాగునీటి కొరత తీర్చేనాథుడెవరో..?

శివపురం ఎస్సీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య

విశాలాంధ్ర - శింగనమల : మండల పరిధిలోని శివపురం గ్రామంలో త్రాగునీటి కొరత తీవ్రంగా ఉన్నా, అధికారులె వరూ స్పందించకపోవడంతో ఆర్డిటి సంస్థను వేడుకోగా బోర్ వేసి మోటర్ బిగించారు,మోటార్ కి విద్యుత్ కనెక్షన్ కోసం శింగనమల విద్యుత్ అధికారి కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా కరెంట్ అధికారులెవరూ స్పందించలేదని, శివపురం గ్రామ ఎస్సీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.నిర్లక్ష్యం నీడలో విద్యుత్ అధికారులు,సిక్స్ వే రోడ్డు కాంట్రాక్టర్లు ఉన్నారని 100 గజాల విద్యుత్ లైన్ కోసం 100 రోజుల నుండి నిరీక్షణ చేస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోలేదని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, శింగనమల మండలం శివపురం ఎస్సీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందని ఎస్సీ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తమకు తాగునీటి సమస్య ఉందని అధికారులకు,ప్రజా ప్రతినిధులకు ఎన్ని సార్లు మా గోడు చెప్పిన అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో చివరకు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు తెలపడంతో స్పందించిన ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎస్సీ కాలనీలో బోరు వేయించి మోటార్ బిగించారని కాలనీవాసులు తెలిపారు.అయితే విద్యుత్ అధికారులపై సిక్స్ వే రోడ్డు కాంట్రాక్టర్,,సిక్స్ వే రోడ్డు కాంట్రాక్టర్ పై విద్యుత్ అధికారులు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ మోటార్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వక పోవడంతో తమ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాము కిలోమీటర్ దూరంలో వెళుతున్న చెరువు పెద్ద కాలువ నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ప్రధాన రహదారి ప్రక్కన త్రీఫేస్ లైన్ వుందని రోడ్డు ఇటు ప్రక్కకు కేవలం 100 గజాల దూరంలోని మోటార్ కు విద్యుత్ సప్లై చేయడానికి 100 రోజుల నుండి నిరీక్షిస్తున్నామ ని, అయినసూ అధికారులు ఇంతవరకు స్పందించలేదని, మేము ఇప్పుడు త్రాగునీటి సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగునీటి కొరత తీర్చాలని కోరుతున్నారు.

పూజలో పాల్గొన్న టీడీపీ నేతలు

విశాలాంధ్ర - పెనుకొండ : రోద్దం మండల పరిధిలోని పెద్ద గువ్వల పల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అక్కమ్మ గార్లు మరియు వీర తిమ్మప్ప స్వామి దేవాలయం నందు మహాశివరాత్రి పండుగ వేడుకలు సందర్భంగా పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవితమ్మ భర్త పెనుకొండ నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, రొద్దం మండల తెదేపా నాయకులు మాధవ నాయుడు,ఈసీ హరీష్ వడ్డీ గోవిందరాజులు,పల్లవరాజు, శ్రీనివాసులు, కొండంపల్లి శ్రీరాములు వడ్డీ ఎల్లప్ప, అన్నమయ్య, చంద్ర, తెదేపా నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భక్తాదులు పాల్గొన్నారు. నాయకులందరినీ ఆలయ పాలకమండలి సభ్యులు పూలమాలలతో సత్కరించారు.

అంగరంగ వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలంలోని గోవిందవాడ గ్రామంలో వెలసిన శ్రీ ఎల్లే రం గనాథేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం నిర్వహించని రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఉదయం గంగా జలంతో అభిషేకించి, పంచామృతభిషేకం, నిర్వహించిన పుష్పాలంకరణ చేసి మహామంగళారతి ఇచ్చారు. సాయంత్రం 5 గంటలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రథంలో స్వామివారి ఉత్సవ విగ్రహాంను ఉంచి ఆలయం నుంచి ఎదురు బసవన్న వరకు ఊరేగింపు నిర్వహించారు. దర్గాహొన్నూరు, కల్లుహొళ్ల, కలుదేవనహళ్లి, తార్కపురం గ్రామల ప్రజలతో పాటు కర్నాటక ప్రాంతాల నుండి కూడా వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శంచుకొని రథోత్సవం తిలకించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కణేకల్లు ఎస్ఐ నాగమధు, బొమ్మనహాల్ ఏఎస్ఐ హనుమంతరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

శివాలయాల్లో పూజలు..

విశాలాంధ్ర-అగళి : మండలంలోని శివాలయాల్లో జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధుడి లోని మల్లేశ్వర స్వామి దేవాలయంలోను స్థానిక చెరువు వెనుక భాగంలో ఉన్నా శ్రీ శంకరేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. శివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని శివాలయాలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు జడ్పిటిసి ఉమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు జెడ్పిటిసి, భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేపట్టారు, ఈ కార్యక్రమంలో ఉమేష్ వెంట శ్రీ సత్య సాయి జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్, కమ్మరి శివన్న, సాగునీటి సంఘం అధ్యక్షులు రమేష్,సర్వేయర్ హనుమంతరాయప్ప, రాజగోపాల్ తదితరులు ఉన్నారు,

బ్రహ్మోత్సవాల్లో గట్టి బందోబస్తు

విశాలాంధ్ర - అమరాపురం : హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న, పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు వంద మంది సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు మడకశిర సిఐ రాజకుమార్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ఒక డిఎస్పీ తో పాటు ముగ్గురు సీఐలు 6 మంది ఎస్ఐలతో పాటు 100 మంది పోలీస్ కానిస్టేబుల్ లతో గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. స్పెషల్ పార్టీ పోలీసులు కూడా బ్రహ్మోత్సవాల్లో బందోబస్తును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు

నేడు హేంజేరు సిద్దేశ్వర స్వామి అగ్నిగుండం

విశాలాంధ్ర - అమరాపురం : మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలోభాగంగా నేడు అగ్నిగుండం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దేవదాయ శాఖ ఈవో బి. నరసింహరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ కే. కరేగౌడ్ లు తెలిపారు..బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ తరపున పారిశుద్ధ్యం మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి నరేష్ బాబు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా వాహనాల పార్కింగ్ మరియు ఇతర వసతులపై సీనియర్ నాయకులు కుమార్ స్వామి గొల్లమారనపల్లి రామచంద్రప్ప జయకుమార్ శివకుమార్, ఓంకార్ స్వామి, కృష్ణమూర్తి తిమ్మన్న, రామచంద్రప్ప తదితరులు ఏర్పాటు చేశారు.

రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ
నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర- ఉరవకొండ : రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ ఉరవకొండ నియోజకవర్గ నూతన కమిటీని గురువారం స్థానిక కార్యాలయంలో రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్ మూర్తి జాతీయ ప్రధాన కార్యదర్శి కోలే గుండ్ల శేఖర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ జాతీయ అధ్యక్షులు లాయర్ మూర్తి మాట్లాడుతూ రాజ్యాంగం కలిపించబడిన ప్రతి హక్కు అందరికీ చేరవే విధంగా ప్రజా సమస్యలపై న్యాయం జరిగేంతవరకు రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. నూతన కమిటీ కూడా రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పనిచేయాలన్నారు. అనంతరం ఆయన నూతన కమిటీని ప్రకటించారు.ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు సోనియా శీన ఉరవకొండ మండల అధ్యక్షులు జి.వన్నూరు సాబ్. ఉరవకొండ పట్టణ అధ్యక్షులు వై. వీరేంద్ర, ప్రధాన కార్యదర్శి ఎం .ఓబులేష్, వజ్రకరూర్ మండల అధ్యక్షులు దాసరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎం లక్ష్మీనారాయణ, కూడేరు మండల మండల అధ్యక్షులుగా జి.పవన్ కుమార్ . విడపనకల్ మండల అధ్యక్షులుగా . కరీం, ప్రధాన కార్యదర్శిగా జి .చంద్రని ఎన్ని కోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి వి ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం టి. యోగానంద రెడ్డి, అబ్బాస్, కె. పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవల దిశగా అంగన్‌వాడీ కేంద్రాలు

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు, గర్భవతులకు మెరుగైన సేవలు అందుతున్నాయి. అనంతపురం జిల్లాలోని మొత్తం 11 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఈ మూడు నెలల నుంచి పారిశుధ్య పనులతో పాటు మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టారు. చాలా వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీరు వసతి, విద్యుత్ సదుపాయాలు ఉండేవి కావు. కానీ ఈ మూడు నెలల కాలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలను గుర్తించడం, ఆయా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరిస్తున్నారు. టాయిలెట్లను శుభ్రంగా ఉంచడంతో పాటు అక్కడ నీటి వసతి కూడా కల్పిస్తున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడి తాగునీటి వసతి కూడా ఏర్పాటు చేశారు. విద్యుత్ సౌకర్యం లేని అంగన్‌వాడీ కేంద్రాలకు ఆయా అధికారులతో మాట్లాడి కరెంటు సదుపాయం కూడా కల్పించారు. రాష్ట్రంలో ప్రోగ్రెస్‌లో అనంతపురం జిల్లా టాయిలెట్స్ నిర్వహణ, తాగునీరు, విద్యుత్ సదుపాయం పనుల్లో ముందంజలో ఉంది. బడిబయట పిల్లలను గుర్తించి తిరిగి వారిని పాఠశాలల్లోను, అంగన్‌వాడీ కేంద్రాల్లోను చేర్పిస్తున్నారు. ఇందుకు గాను ఇప్పటికే దశలవారీగా అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. బాల్యవివాహాలను అరికట్టడంలో మెరుగ్గా పని చేస్తున్నారు. బాల్య వివాహాల ద్వారా కలిగే నష్టాలను అటు ఆడపిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.

185 అంగన్‌వాడీ కేంద్రాల్లో 'పోషకవాటిక' : అనంతపురం జిల్లాలో ఎంపిక చేసిన 185 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకవాటిక పథకం విజయవంతంగా సాగుతోంది. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి పదివేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో అంగన్‌వాడీకేంద్రాల్లోని ఖాళీ స్థలాల్లో ఆకుకూరలు, కాయగూరలు తోటను పెంచాలి. ఆ తోట ద్వారా వచ్చిన ఆకుకూరలు, కాయగూరలు బాలింతలకు, గర్భవతులకు పోషకాహారం కింద పంపిణీ చేయాలి. ఇలా ఇప్పటి వరకు 185 కేంద్రాల్లో విజయవంతంగా సాగుతోంది. వచ్చిన నిధులతో అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. అక్కడున్న ఖాళీ స్థలంలోనే ఆకుకూరలు, కూరగాయల మొక్కలు నాటి పెంచుతున్నారు. వాటి ద్వారా వచ్చిన ఆకుకూరలు, కాయగూరలను అక్కడి గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు పంపిణీ చేస్తున్నారు.

నూతన విద్యావిధానంలో 'జ్ఞానజ్యోతి' : బాలబడుల్లో నూతన విద్యావిధానం అమలులో భాగంగా జ్ఞానజ్యోతి పేరున అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పథకం అమలు కానుంది. బాలబడుల్లో విద్యా బోధన బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నారు. దీంతో మెరుగైన పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు అవకాశం ఉంటుంది.

పని చేసేందుకు గొప్ప ప్రదేశం ధ్రువీకరణ

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ సమీపంలో ఆటోమొబైల్ రంగంలోని పేరుగాంచి నటువంటి కియా ఇండియా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ బెంచ్ మార్క్ ట్రస్ట్ ఆధారిత సమగ్ర ఆధునిక పనితీరు గల కార్యాలయ సంస్కృతిని పెంపొందించడానికి కియా ఇండియా యొక్క అందలమైన నిబద్ధతను ప్రాధాన్యతగా చెబుతోంది, ఇక్కడ ఉద్యోగులు విలువైన అధికారము ప్రేరణ పొందినట్లు భావిస్తున్నారు ఈ సర్వేలో కియా ఇండియా యొక్క ఉద్యోగులలో 92% మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ప్లాంట్ లోని కార్యాలయ బృందం సభ్యులు లైవ్ టీమ్స్ సభ్యులు మరియు భారతదేశంలోని కార్పొరేట్ ప్రదేశాలలో ఉద్యోగులు ఈ సర్వేలో పాల్గొన్నారు. ఈ సర్టిఫికే షన్ కియా ఇండియా వర్క్ ఫోర్స్ అత్యంత అత్యంత సానుకూల అవగాహన ప్రతిబింబిస్తుంది, నిర్ణయ ప్రక్రియ కఠినమైన గ్రేట్ ప్లేస్ టు వర్క్ మోడల్ ను అనుసరించి అంచనా వేయడంలో 5 కీలక కోణాలు ఉన్నాయి విశ్వసనీయత, గౌరవము, న్యాయము, ఆత్మగౌరవం, స్నేహశీలి, కియా ఇండియా ఈ రంగాలలో అత్యుత్తమ ప్రథమ కనపరిచింది శ్రేయస్సు క్లిష్టమైన సంస్కృతికి దాని అంకిత భావాన్ని పునరుద్ఘాటించి భారతదేశంలో ఈ ప్రతిష్ఠాత్మక ధ్రువీకరణ పొందిన అతి కొద్ది మంది ఆటోమొబైల్ తయారీదారులలో కియా ఇండియా ఒకటి గ్రేట్ ప్లేస్టు వర్క్ గుర్తింపు పొందడంలో కియా ఇండియాలో మనందరికీ గర్వించదగిన సందర్భంగా కియాలో మేము కష్టమ ర్ టీక వ్యక్తుల కేంద్రీకృత వన్ టీం సంస్కృతిని పెంపొందించడానికి అంకితభావంతో ఉన్నాము మరియు ఈ ధ్రువీకరణ ప్రమాణంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది కియా ఇండియా, మరింత ఉత్తేజ కరమైన కార్యాలయంగా మార్చడా నికి మేము మా ఉద్యోగులు వాయిస్ వినడానికి కట్టబడి ఉన్నాము ఉద్యోగుల నైపుణ్యాలలో పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తాము మేము చలన శీతలను పునర్నిర్మించేటప్పుడు వృద్ధి ఆవిష్కరణలను పెంపొందించే కార్యాలయాన్ని ఈ యొక్క ప్రతిష్టాత్మకమైనటువంటి సర్టిఫికెట్ను మిస్టర్ గ్యాంగ్గు సి ఓ కియా ఇండియా వారు సర్టిఫికెట్ అందుకోవడం సంతోషంగా ఉందని కియా ఇండియా ఉద్యోగులు తెలిపారు.

వెలగని విద్యుత్ దీపాలు..!

విశాలాంధ్ర - కనేకల్ : కనేకల్ గ్రామంలో మహాశివరాత్రి పండుగ నాడు మెయిన్ బజార్లలో మరియు పలుచోట్ల విద్యుత్ దీపాలు రాత్రిపూట వెలగడంలేదు, పట్టించుకోని పంచాయతీ అధికారులు, మహాశివరాత్రి పండుగ నాడు రాత్రి జాగరణ చేస్తున్న భక్తులు గ్రామంలోని పలు దేవాలయాలకు వెళ్ళుటకు శివరాత్రినాడు జాగరణ సమయంలో ప్రజలు కారుమబ్బులో సెల్ఫోన్ లైటింగ్ వేసుకొని తిరగాల్సి వచ్చింది చాలా ఇబ్బందులు పడ్డారని అని ప్రజలు తెలుపారు. శివరాత్రి పండుగ పూట కూడా వీధిలోని విద్యుత్ దీపాలు కూడా లేకపోతే ఎలా బయటికి వెళ్ళగలరు అని ప్రశ్నించారు, అది కాక రాత్రిపూట వీధి కుక్కల గోల ఎక్కువైంది, వీటి భయం వల్ల రాత్రిపూట బయటకు రాలేకపోతున్నారు ప్రజలు. పెద్ద వాళ్ళ ఇంటి ముందర మాత్రమే విద్యుత్ దీపాలు వెలుగుతుంటాయి , కానీ ఇంకా పేద వారి ఇండ్ల దగ్గర ఎక్కడని అంటున్నారు ప్రజలు , కనీసం మైన మా మాటలను ఎవరు ఎప్పుడూ పట్టించుకుంటారు, అదికాక ఈ కాలంలో డబ్బు పలుకుబడి ఉన్నవారి మాట వింటారు,మాలాంటి బడుగు వారి మాటలను అస్సలు పట్టించుకోరు ఏ అధికారులైనా అంతేకదా , ఇకనైనా పంచాయతీ అధికారులు కనీసం ఇప్పుడైనా వీధిలోని విద్యుత్ స్తంభాల్లో బలుపులను అమర్చాలని వీధి స్తంభం లోని లైట్ దీపాలు రాత్రిపూట వెలిగేటట్లు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మంత్రిచే మహాశివరాత్రికి ప్రసాద వితరణ

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండలో ఉన్న భోగసముద్రం చెరువు నందు కొలువై ఉన్న శ్రీ మహాధ్యాన యోగేశ్వర మూర్తి యొక్క మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు స్వామివారిని 20 వేల పైచిలుకు భక్తులు దర్శించుకుని పునీతులు కావడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భోగసముద్రం చెరువు యొక్క పరిసర ప్రాంతాలని అత్యంత సుందరంగా తీర్చిదిద్ది భక్తుల సహకారంతో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ మహాశివరాత్రి ఉత్సవాలు ఇంత ఘనంగా నిర్వహించడానికి సహకరించిన భక్తులకు, అధికారులకు, రాజకీయ నాయకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాం.భక్తులందరికీ శివరాత్రి రోజున నిర్విరామంగా ప్రసాద వితరణకు సహకరించినటువంటి, ఆంధ్రప్రదేశ్ చేనేత జోలి శాఖ బీసీ వెల్ఫేర్ శాఖ మాత్యులు శ్రీమతి సవితమ్మ గారికి, మహాశివరాత్రి రోజు పూజలు హోమములు అభిషేకములు కేరళ వాయిద్య బృందం కాంతారావు సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడానికి సహకరించిన దాత డాక్టర్ పి శివ శంకర్ రెడ్డి గారికి మరియు భోగసముద్రం చెరువు పరిసర ప్రాంతాలు అత్యంత సుందరంగా తీర్చిదిద్దడానికి సహకరించిన దాత శ్రీ తోట ప్రసాద్ పద్మావతి చారిటబుల్ ట్రస్ట్ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఇంత విజయవంతం చేయడానికి తగిన భద్రత సౌకర్యాలు కల్పించి నిరంతరం వారి పర్యవేక్షణలో రక్షణ కల్పించిన పోలీస్ శాఖ సిబ్బంది వారికి, మరియు తగిన సమయంలో విద్యుత్ ఏమాత్రం అవాంతరం లేకుండా విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ శాఖ అధికారులకు, చెరువు పరిసర ప్రాంతాలని మూడు రోజులపాటు నిత్యం శుభ్రం చేసి భక్తులకి ఏమాత్రం అసౌకర్యంగా లేకుండా శుభ్రం చేసిన నగర పంచాయతీ సిబ్బంది వారికి, భోగ సముద్రం చెరువులో శివరాత్రి ఉత్సవాలకు భద్రత సౌకర్యం కల్పించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమాన్ని నిరంతరం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా బిజెవిఎస్,కమిటీ వారి తరఫున అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

కన్నుల పండుగగా..
కళ్యాణం కోన రామలింగేశ్వర రథోత్సవం

విశాలాంధ్ర - యాడికి : మండల పరిధిలోని కోన పుణ్యక్షేత్రంలో శ్రీ కోన రామలింగేశ్వర స్వామి కళ్యాణం,రథోత్సవం కన్నుల పండుగగా గురువారం అత్యంత వైభవంగా ఆలయ కమిటీ భక్తులు నిర్వహించారు. ఉదయం స్వామివారికి శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని ఆలయ పండితులు వేద మంత్రోచ్చారణ ల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నలుమూలల నుండి వచ్చిన భక్తులు బారులు తీరి కోన రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. టెంకాయలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం స్వామివారి రథోత్సవంలో రామలింగేశ్వర స్వామి వారి నినాదాలతో కోన కొండ ప్రాంతాలు మార్మోగి పోయాయి. ఈ రథోత్సవంలో క్లాస్ 1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. కోన కుటుంబీకులు, రాయల చెరువు వేదవతి నాగేంద్ర తదితరులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాగా శివ రాత్రి సందర్భంగా యాడికి మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఆలయాల్లో గురువారం జరిగిన కార్యక్రమాల్లో వైసిపి మండల సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ తదితర వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

ఘనంగా టీడీపీ నేత జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - రాప్తాడు : ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు, టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ జన్మదిన వేడుకలను గురువారం పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు జరుపుకున్నారు. అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు నిరుపేదలకు రాప్తాడు డీలర్ల సంఘం ఆధ్వర్యంలో కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, టీడీపీ నాయకులు బైటీస్ ప్రసాద్, కుంటిమద్ది ఆనంద్ తదితరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ యువనేత ప్రసన్నాయపల్లి శీనా ఆధ్వర్యంలో గురురాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాప్తాడు టీడీపీ నాయకులు ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా,ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల్లో, మరూరు టోల్ గేట్ సిబ్బంది, ఆటో నగర్ లో టీఎన్టీయూసీ అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అదేవిధంగా పలువురు జిల్లా టిడిపి నాయకులు ధర్మవరపు మురళీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.